ఈనాడు

Eenadu City

[www.website.com] P. N. 18 Hyderabad 21-Nov-18

# 15, 16 తేదీల్లో ఉన్ముక్త్ ఫెస్టివల్

## ☛ అందుబాటులోకి వృద్ధులకు అవసరమైన వస్తువులు

**బోరబండ, న్యూస్‌టుడే:** వృద్ధులకు అవసరమయ్యే వస్తువులన్నీ ఒకచోట లభ్యమయ్యేలా ఉన్ముక్త్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని డిసెంబరు 15, 16 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఫెస్టివల్ వ్యవస్థాపకురాలు మొని మితా సర్కార్ తెలిపారు. మంగళవారం సోమాజిగూడలోని హోటల్ మెర్క్యూరీలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. 2025నాటికి దేశంలో వృద్ధుల సంఖ్య 30 కోట్లకు చేరనుందన్నారు. హైదరాబాద్ వృద్ధులు అధికంగా ఉన్నారని, అన్ని వర్గాల ప్రజలు నివసిస్తుండటంతో కార్యక్రమాన్ని ఇక్కడ ప్రారంభిస్తున్నామని ఆమె వివరించారు. కొండా పూర్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో కార్యక్రమం ఉంటుందని తెలి పారు. నోబుల్ హైజీన్ బ్రాండ్ మేనేజర్ భవ్యారాయ్ మాట్లాడుతూ.. పెద్దలకు డైపర్స్, మహిళలు స్కర్ట్‌లు వంటి 5వేల రకాల వస్తువులు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గార్డియన్ కాపిటల్ సీఈవో అసీమ్ సేన్ గుప్తా, అపోలో గ్రూప్స్ గెరియాట్రిక్ సమన్వయకర్త డా. రత్నారావు, ఉన్ముక్త్ సభ్యురాలు విజయలక్ష్మీ ప్రభా కర్, సీనియారిటీ బ్రాండ్ మేనేజర్ అమేయా కుల్లర్, కొవియా కేర్ సీఈవో శ్రీకుమార్ మాట్లాడారు.